# నమస్తే తెలంగాణ

DISTRICT SUPPLEMENT

## మంచిర్యాల
## కుమ్రం భీం ఆసిఫాబాద్

ఆదివారం 12 నవంబర్ 2023
SUNDAY, NOVEMBER 12, 2023

MANCHERIAL
KUMURAM BHEEM ASIFABAD

పేజీలు : 12
PAGES


## నేడే దీపావళి

- వేడుకలకు సిద్ధమైన ప్రజలు
- ఇంటింటా పండుగ సందడి
- లక్ష్మీపూజలు, కేదారీశ్వర వ్రతాలకు ఏర్పాట్లు

-2లో..



## కబ్జా చేసినట్లు నిరూపిస్తే ఎన్నికల నుంచి తప్పుకుంటా

రుజువు చేయకుంటే కాంగ్రెస్ అభ్యర్థి వైదొలుగుతాడా?

- టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌కు ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య సవాల్
- ఎదుర్కొనే సత్తాలేక శిఖండి రాజకీయాలంటూ మండిపాటు

.. మధ్యపేజీలో



# చరిత్రాత్మకం రైతుబంధు



### ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లావ్యాప్తంగా అందిన రైతుబంధు డబ్బులు

మధ్యపేజీలో

| ఆదిలాబాద్ | నిర్మల్ | మంచిర్యాల | ఆసిఫాబాద్ | మొత్తం |
|---|---|---|---|---|
| 2750.84 కోట్లు | 2180.30 కోట్లు | 1629.65 కోట్లు | 1788.24 కోట్లు | 8,349.03 కోట్లు |

- ఉమ్మడి జిల్లావ్యాప్తంగా పదకొండు విడుతలుగా అందజేత
- దుబారా అన్న కాంగ్రెస్‌కు ఓటు వేయమంటున్న అన్నదాతలు
- రూ.16 వేలు చేసే కేసీఆర్ పార్టీకి ముక్తకంఠంతో మద్దతు

## 6,23,334 మంది రైతులకు రూ.8,349.03 కోట్లు

**రైతుబంధు.. రైతుబంధు.. రైతుబంధు..** ఏ నోట విన్నా ఇదే మాట. ఏ నలుగురు కూడళ్లు, హోటళ్ల వద్ద కలిసినా ఇదే చర్చ. సీఎం కేసీఆర్ ప్రతి బహిరంగ సభలో పెట్టుబడి సాయం గురించి విపులంగా వివరించడం, ప్రయోజనాలను తెలుపడం, అంతకు ముందు రైతన్న పెట్టుబడికి ఏవిధంగా ఇబ్బంది పడ్డాడో.. రైతుబంధు ఇచ్చినప్పటి నుంచి సంతోషంగా సాగు చేసుకుంటున్నాడో కూలంకషంగా వివరిస్తుండడంతో చర్చ మొదలైంది. కేసీఆర్ సారు చెప్పింది నిజమేనని, డబ్బులు ఇవ్వకపోతే పెట్టుబడికి కష్టమయ్యేదని రైతన్నలు పేర్కొంటున్నారు. అప్పో సప్పో చేసి సాగు చేస్తే పంట చేతికొచ్చాక సేటుకో, వడ్డీ వ్యాపారికో ఆ పంటను అమ్ముకోక తప్పేది కాదని, తీసుకున్న అప్పుకు వడ్డీ కలిపితే 'అల్లికి అల్లి సున్నాకు సున్నా' అయ్యేదని చర్చించుకుంటున్నారు. రైతుబంధు ఇచ్చినప్పటి నుంచి బాధలు తప్పాయని, ఇప్పటికీ పదకొండు సార్లు ఇచ్చారని గుర్తు చేసుకుంటున్నారు. సీఎం కేసీఆర్ మళ్లీ రూ.16 వేలు ఇస్తాడని, మాట తప్పడని పేర్కొంటున్నారు. కాగా.. ఇప్పటి వరకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా 6,23,334 మంది రైతులకు రూ.8,349.03 కోట్లు అందించింది.

*- మంచిర్యాల ప్రతినిధి/ కుమ్రం భీం ఆసిఫాబాద్, నవంబర్ 11(నమస్తే తెలంగాణ)*

# కారు.. ప్రచార జోరు

- నియోజకవర్గాల్లో దూసుకెళ్తున్న బీఆర్ఎస్ అభ్యర్థులు
- సభలు, సమావేశాలు, రోడ్‌షోలతో ముందుకు..
- ఊరూరా జనంతో మమేకం
- పలుచోట్ల భారీగా చేరికలు

..12లో



మందమర్రి రూరల్ : సారంగపల్లిలో రోడ్‌షోలో మాట్లాడుతున్న విప్ బాల్క సుమన్



ఆసిఫాబాద్ : ప్రచారంలో భాగంగా మార్కెట్ ఏరియాలో పల్లికాయలు కాల్చుతున్న కోవలక్ష్మి, చిత్రంలో అరిగెల నాగేశ్వర్‌రావు



శ్రీరాంపూర్ 16వ వార్డులో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే దివాకర్‌రావు

**బీఆర్ఎస్ అభ్యర్థులు** ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. నిత్యం సభలు, సమావేశాలు, రోడ్‌షోలు నిర్వహిస్తుండగా, ప్రజలు అడుగడుగునా బ్రహ్మరథం పడుతున్నారు. శనివారం మందమర్రి మండలం చిర్రకుంట, శంకరపల్లి, సారంగపల్లి, అందుగులపేట గ్రామాల్లో చెన్నూర్ ఎమ్మెల్యే అభ్యర్థి బాల్క సుమన్ విస్తృతంగా ప్రచారం చేశారు. మంచిర్యాల, లక్షెట్టిపేట, శ్రీరాంపూర్ ఆర్కే-7లో ఎమ్మెల్యే దివాకర్‌రావు ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో జడ్పీ చైర్‌పర్సన్ కోవలక్ష్మి.. పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి అరిగెల నాగేశ్వర్‌రావుతో కలిసి పర్యటించారు. సర్కారు చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని వివరిస్తూ ఓటర్లను ప్రసన్నం చేసుకున్నారు.

*- మంచిర్యాల, నవంబర్ 11 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)*